13103

ఓమ్

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీ దుర్గాగణపేశ్వర శతకం.

జోస్యుల సూర్యనారాయణశాస్త్రి,
కోఆపరేటివ్ సూపర్వైజర్.

ఓమ్.

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీ దుర్గాగణపేశ్వరశతకం.

గ్రంథకర్త,

జోస్యుల సూర్యనారాయణశాస్త్రి

కోఆపరేటివ్ సూపర్వైజర్.

1935

మొదటికూర్పు 1000 ప్రతులు

శ్రీగౌరీముద్రాక్షరశాల, నూజవీడు.

సర్వహక్కులు గ్రంథకర్తవి

కాపీరైటు రిజిష్టర్డు.]

[వెల 4 అణాలు.

కృతజ్ఞత.

అధికారమున గ్రామాధికారియును; సహకారంబున, సహకారపరపతిసంఘాధ్యక్షుఁడును; న్యాయపరిపాలనమున, పంచాయతీ సభాధ్యక్షుఁడును; సమస్తభూతములయెడ నత్యంతకరుణార్ద్రహృదయుఁడును; భాషాభిమానియును; నూజవీడు తాలూకా పోతురెడ్డిపల్లి వాస్తవ్యులునగు; శ్రీయుత చలసాని వెంకటరామాంజనేయ చౌదరిగారు, నా యీశతకమునచ్చొత్తించుటకగు ధనసహాయమొసంగి నన్నుఁ బ్రోత్సహించుటచే వారికెంతయుఁ గృతజ్ఞుఁడనై శ్రీదుర్గాగణపేశ్వరుఁడు వారి కుటుంబమున కత్యంత సౌభాగ్య దీర్ఘాయురారోగ్యములనిడి పాలించుఁగాత! యని, యాశీర్వదించుచున్నాను.

యువసం॥ చైత్ర శుద్ధ
నవమి శుక్రవారం
నూజవీడు,
12—4—35.

ఇట్లు
బుధజన విధేయుఁడు,
జ్యో. సూ. శాస్త్రి.
గ్రంథకర్త.

శ్రీమత్పరదేవతాయైనమః.

శ్రీ దుర్గాగణపేశ్వరశతకం.

పరమాత్మా! నినునేఁ జెవేశిదఁదలం ♦ పంబూనియున్నాఁడనీ
వటుకెన్నండిటువంటియూహ జనియిం ♦ పన్ బోనియజ్ఞానము
న్హరియింపంగదవయ్య! నాదోసఁగులా ♦ ద్యంతంబునిన్ గొల్తు
నో। హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!
శంకరా! 1

మ. సరసంబౌ మకుటంబుఁ గూర్చెను నీ ♦ సాయుజ్యముం జేర్పు సు
స్థిరసాంగత్యము నాకుఁ గూర్చు కవియా ♦ శ్రీసత్యనారాయణుం
డరవై దోఁచెను లేనిచో నిటులనే ♦ నింకన్ విచారింతునో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 2

మ. సిరిసంపత్తుల కాంధ్రిదేశమున వా ♦ సింజెందుఁ గృష్ణాతటిం
గర మొప్పన్ గణపేశ్వరంబచట నీ ♦ ఖంబార్చు దైవంబవై
దరహాసంబునఁ గొల్చుఁ దీర్చితివి సం ♦ దర్శింప భక్తాళి, మో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 3

మ. గురువున్ బేర్కొనకుంటినంచు మదిలోఁ ♦ గొంత శంకించివేఁ
దుఃఖుఁ జెందంగఁ బనేమి? నీశతకమం ♦ దున్ దైవతంబన్న నా
గురువన్నన్ దలిదండ్రివన్నఁ దగు నీ ♦ కున్ గొంకఁగా నేల? మో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 4

మ. సరసాంతఃకరుణావిశేషమున నీ ♦ సాన్నిధ్యమున్ జేరి నే
వరముల్ గోరఁగఁదక్కు వౌనె? ధరఁబా ♦ పఘ్నుండవీవే కదా!
కరుణింపందగునిప్పుడైన మదిలోఁ ♦ గారుణ్యమున్ జూపి, యో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 5

మ. గిరియామంటివటంచు నెంచితిని నేఁ ♦ గించజ్ఞుఁడన్ గాననేఁ
డరయన్ మానవకోటులెల్ల నినుఁగ ♦ న్నారంగ సేవింపఁగా
ధరకేతెంచితివయ్య! భక్తులకు బా ♦ ఫల్ మాన్పి రక్షింపఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 6

మ. చిరకాలంబుననుండియున్ మనసు నీ ♦ సేవన్ గనంజాలకే
చరణంబుల్ లిఖియింపకుంటి నదియే ♦ సాక్ష్యంబుగాకున్న నీ
వరయంజాలవ! నన్ను, బుద్ధియుపుడ ♦ త్యంతంబు నీపై నినే
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 7

మ. ఎటుఁగన్, జేసితిఁ బాపకార్యములనే ♦ నెంచంగలేనైతిఁ బా
మరుఁడన్, భవ్యపదాబ్జయుగ్మమునుప ♦ ల్మారున్ మదిన్నిల్పియా
తురతన్ గొల్చెదనన్నుఁ బ్రోవుమిఁకనా ♦ దోసంబులన్ బాపి, యో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 8

మ. అరయన్ భీకరమైనయట్టిదగు నీ ♦ యర్ధాంగినా దుర్గనె
వ్వారుదర్శింపఁగలేమి మాంత్రికుఁడనో ♦ పాంథుండొ కండప్పు, నీ
తరుణీ భీకరదృష్టివంచెనటగా ♦ డా! చిత్రమైతోఁ చెడున్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 9

మ. అరవిందమ్ములఁగొంచు దేవతలు ని ♦ త్యంబున్ భవత్సేవకై
పరమానందముతోడ జేపకడనే ♦ భవ్యంబుగాఁ బూజఁజే
సిరికాదా! సురపాదచిహ్నములనట ♦ జెప్పంగ నేవిందురా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ! ♦ హారా! శివా! శంకరా! 10

మ. కరుల న్గోటఁగరంబువాజులను నేఁ ♦ గాంక్షింపఁగాబోను సుం
దరహర్మ్యంబుల భోగభాగ్యముల సం ♦ స్థానంబు లేనొల్ల, నీ
చరణాబ్జంబు లెనమ్మినాఁడ నిఁక నా ♦ సల్ వీడి సద్భక్తితో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 11

మ. పరకాంతా ధనకాంక్ష చిత్తమున నేఁ ♦ బల్మారు మోహంబున న్
నరుఁడజ్ఞానముచేతఁ గ్రుంగు భువిలో ♦ న న్, నాకుఁ దద్భావసం
కరత న్వీడినజ్ఞానమిచ్చుటకు నీ ♦ కాల్బట్టెద న్ రాగదే
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 12

మ. పరమార్థంబునకై మహామహులు సం ♦ పాదించి వెచ్చింతురీ
వఱకెంతైనను పుణ్యకార్యములనీ ♦ ప్రాకారకల్యాణ మం
దిరనిర్మాణము లెన్నసాక్ష్యములగు ♦ న్నిక్కంబుగా నెంచిన న్,
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 13

మ. గరళంబార్భటిఁ బుట్ట ముజ్జగముల న్ ♦ గాపాడఁగా మ్రింగి, నీ
శిరమందు న్ధరియించియుంటివిగదా! ♦ శీతాంశుని న్ గంగను న్
దరమా! యేరికినట్లు సల్ప జగదా ♦ ధారుండవీ వౌదువో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 14

మ. తిరుగంజాలను దేశదేశములు నే ♦ తీర్థంబుల న్ గ్రుంకఁగా
నరుగంజాలను యాత్రల న్గడఁప ని ♦ త్యానందము న్జెంది నీ
పరమార్థంబగు తత్త్వబోధనలు సం ♦ ప్రాప్తించిన న్ జాలునో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 15

మ. నిరతానందసుఖంబుల న్గనియును న్ ♦ నిన్గోరి పూజింపఁగాఁ
గఱవౌనా? పరమార్థముల్ జగతిలోఁ ♦ గర్మంబదెట్లుండునో?
యెఱుఁగంజాలను నీదు శక్తియనఘా! ♦ యేమందు నన్ బ్రోవుమా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 16

మ. పరమేశా! నినుఁగూర్చి కాదె? సురలున్ ♦ బ్రహ్మాదులుప్పొంగ నీ
చరణంబుల్ గని పూజసల్పిరనియున్ ♦ సాయుజ్యమున్ గోర, భా
సురమౌ సద్గతిఁ జూపియుంటివనియున్ ♦ సూచించు నీగాథలో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 17

మ. ధరణిన్ దాతలపేరు విన్నవలబీ ♦ దల్ పోవుదుర్ వేఁడఁగా
శరణంబంచు వచింప? రాజనులు నీ ♦ సాన్నిధ్యముం గోరి తా
త్సరిఁకిన్ జేఁతిగురాచకుండనయి దో ♦ సంబున్న సైరింపుమో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 18

మ. పురుషార్థంబులఁ గోరియుంటినను సం ♦ పూర్ణంబుగాఁ బ్రోచిన నీ
పరమార్థంబెటుపోవు? ముఖ్యముగ నా ♦ ప్రారబ్ధమే మూలమై
చరితార్థంబగునంచు నెంచెదను సు ♦ జ్ఞానంబు చేకూర్పవే
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 19

మ. పరిపాలింతువటంచు నమ్మికొని నా ♦ బాంధవ్యమున్ నేను, నీ
కెఱుఁగన్ జేయుచునుంటి, సాహసమెన ♦ స్నీలాగుఁ బలికించెనో
వరదా! దుర్గకుఁ బుట్టినిల్లగుడు నా ♦ పల్లెన్ వివర్ణించదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 20

మ. మఱువన్ 'దల్లషదీవి' కాఁపురముగా ♦ మాతాతముత్తాతలా
పురమందుండిరి పెద్దకాలము; భువిన్ ♦ బుణ్యాత్ములైరన్న న
బ్బురమా! నీదగు దేవియే వెలయఁగాఁ ♦ బూజించి సేవించరా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 21

మ. చిరకీర్తిన్ గడియించి మెప్పిరవనిన్ ♦ శ్రీమంతులందందు గో
పుర దేవాలయమంటపంబులను నే ♦ ర్పున్ మీఱ నిర్మించి, నా
తరమా! నేనటువంటి భాగ్యముల నం ♦ దన్ నిన్ను సేవింపఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 22

మ. అరయన్ మున్ను ప్రతాపరుద్రనృపుఁడే ♦ మైయుండఁగానోపు సా
గరతీరాన బ్రతిష్ఠలన్ నెఱపి ప్ర ♦ ఖ్యాతిన్ భువిన్ జెందెనం
చురుచారిత్రవివేకయుక్తు లనఁగా ♦ నూహించియిట్లంటినో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 23

మ. సురనిర్మాణమొ! రాజకార్యవిధమో! ♦ చూడంగనీయాలయం
బెఱుఁగన్ రాదుముదంబుఁగూర్చవిసఁగా ♦ నేమందు? నాధారముల్
కఱవై పోయెను శాసనంబులనఁజ ♦ క్కన్ రావు యోజింపఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 24

మ. పరిహాసంబున నేఁడుచుంటినని నీ ♦ భావంబునం దెంచకే
దరహాసంబున బ్రోవుమయ్య! కృపతో ♦ దార్ఢ్యంబునీకుంటచేఁ
బరులన్ గొల్వక మాటిమాటికిని నీ ♦ పాదంబులన్ బట్టితిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 25

మ. ధరసంసార సుఖాంధకారమయ సం ♦ తాపక్రియాలోలతన్
బరమార్థానుభవాంచితక్రియల సం ♦ పాదింపఁగాలేమి, మ
ద్దురితాంతంబునితాంతమున్ గనఁగఁజే ♦ తుల్ మోడ్తు సద్భక్తితో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 26

మ. హరినామస్మరణంబునీదు పదపూ ♦ జానందసౌభాగ్యమున్
దరణోపాయములంచుఁ బల్కెదరు పె ♦ ద్దల్ జ్ఞానమార్గంబునన్
బరమాత్ముండవు నీవెగాఁదలఁచి నే ♦ భావించెదన్ ముక్తికై
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 27

మ. జరిగెన్నిర్వదియెన్మిదేఁడులు యథే ♦ చ్ఛావృత్తినేనుంటచే
భరమైతోఁచెను నేఁటికీభవము సం ♦ భావింపసంసారమే
చెఱసాలై కనుపట్టెనేలుకొన నిన్ ♦ సేవింతునిక్కంబుగా,
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 28

మ. వరపూజ్యుండు మృకండుసూతి యెదనీ ♦ పాదాంబుజాతమ్ములన్
స్థిరబుద్ధిన్నిలుపంగఁ బ్రోచితివ, యా ♦ శీర్వాదమున్ జేసి సు
స్థిరుఁడై యుండఁగ నట్లకాతువనినేఁ ♦ జిత్తమ్మునన్ సమ్మతిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 29

మ. కొఱతల్ గల్గవు భక్తసంతతికి భు ♦ క్తుల్ ముక్తులుంగల్గెడిం
బరమార్థంబు లభించెడిన్ బయిని బ్ర ♦ హ్మజ్ఞానముంగల్గునీ
చరణంబుల్ గనినన్ భజించినను ని ♦ ష్ఠా పాటవంబొప్పఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 30

మ అఱకన్ యెద్దులఁ గట్టికష్టపడి ని ♦ త్యంబున్ సుఖంబెంచకే
ధరణిన్ దున్ని ఫలింపఁజేయు నరుఁడే ♦ తథ్యంబుగా రైతు, పెన్
గఱవున్ బాపెడు ధర్మకార్యపరుఁడీ ♦ కాలంబునన్ గానఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 31

మ. ఎరువున్ దోలి బలంబుఁ జేయుచునుఁ దా ♦ నెంతేని లాభంబుకై
యిరిణప్రాంతములందుఁ గష్టపడు రై ♦ తే సత్ఫలంబందుఁ ద
త్సరణిన్ మోక్షపదంబుఁ గాంచుటకు నీ ♦ దాసుండనై కొల్చెదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 32

మ. చెఱకున్నాటిన లబ్ధివచ్చునని వే ♦ సెన్ రైతు చేనంతయున్
గఱవై పోయెను వర్షధార భువిలోఁ ♦ గర్మానుసారంబుగాఁ
జరియించున్ మదియోగమున్న యెడ వీ ♦ సంబైన లోటుండునా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 33

మ. పరికింపన్ గదు చిత్రమయ్య! యోటునిన్ ♦ భక్తుంగముదాఁ జేరునో
మెఱుఁగన్ జాల భుజంగభూషణుఁడవై ♦ యెంతేని భూతిన్ మెయిన్
ధరియింపన్, నిరతంబు నీదు కడనే ♦ దాసుండనై యుండెదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 34

మ. వరభళ్ళాణ నృపాలకుండు మునుసీ ♦ పాదంబులంగొల్చియే
చిరకీర్తిన్ గణియించి భక్తవరుఁడై ♦ శ్రేయంబులంగాంచె, బా
పురె! యెన్నందగు నట్టిజీవితము సం ♦ బోధింపఁగాఁ జెల్లదా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 35

మ. అరయన్నాతరమా! యథావిధిగ సం ♦ ధ్యావందనాదిక్రియల్
జరుపన్ వేళకు నిష్ఠలన్ గలిగి స ♦ త్సాంగత్య శాస్త్రోచితా
చరణుండై చరియించు భక్తవరు మె ♦ చ్చన్ జూతు వెక్కాలమున్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 36

మ. నిరతాన్నంబిడి ధర్మకార్యములనే ♦ నిత్యంబునుంజేయుచున్
ధరణిన్ బెక్కురు నీపదాంబుజములన్ ♦ దధ్యంబుగాఁగొల్చినన్
గరుణన్ జూపవు వారికర్మఫలమా? ♦ గాకున్న నీయిష్టమా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 37

మ. కరుణాసింధుఁడవీవెగా జగతిసా ♦ కన్ జూతువీ విశ్వమున్
శరణార్థిన్ గృపఁజూచియేలుకొనుమా ♦ సంపూర్ణరాగంబునన్
అరిషడ్వర్గములన్ జయించుటకునే ♦ నత్యంతమున్ గొల్తునిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 38

మ. అరవిందాసన సృష్టిచిత్రమయమో ♦ హావేశసంబద్ధ భా
సుర పుష్పావళి బాణవృష్టి కృతహా ♦ సున్ సుందరాకారునిన్
దురదృష్టాన్వితు నాయనంగునటు ద ♦ గ్ధుంజేసితే వింతగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 39

మ. నరజన్మంబు లభించినందులకుఁ బు ♦ ణ్యంబొప్పఁగా నీపదం
బరయంగావలెఁగాని భోగములయం ♦ దత్యంతరాగంబునన్
జరియింపన్ ఫలమేమి? భావిదశకై ♦ సంప్రీతితోఁ గొల్తునిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 40

మ. తరుణంబుల్ గని నాపితామహులు సం ♦ స్థానంబులన్ దిగ్గమున్
బిరుదుల్ మేల్ బహుమానముల్ గనిరి, సం♦ ప్రీతాత్ములై నిత్యమున్
శరణంబంచు భవత్పదాంబుజములన్ ♦ నమ్మంగనట్లయ్యెనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 41

మ. అరయన్ గార్తిక మాసమందు నినుఁ గ ♦ న్నారంగ సేవించినన్
బరమార్థంబు లభించునందురిల నా ♦ పద్బంధువీవౌటచేఁ
గరుణన్ జూడఁగదయ్య! లేనియెడలన్ ♦ గష్టంబుగాఁదోఁచదా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 42

మ. వరకాశీపురమందునన్ సకల సౌ ♦ భాగ్యంబు లేవేళలన్
దొరకున్ గావున నేనుపూజ్యుఁడవుగా ♦ దుర్గాసమేతుండవై
దరహాసంబునఁ గొల్వుదీర్చితివి బా ♦ ధల్ మాన్పి రక్షింపఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 43

మ ఘోరపాటక్ష్న మనుష్యమాత్రులకు ము ♦ న్నుం దెందములం గల్గఁగా
సరియంజాలరు కార్యమైనపిదపన్ ♦ హా! యంచు నిశ్చేష్టతన్
వెరఁగుంజెందెద రీప్రపంచమున నీ ♦ విజ్ఞానమే లేని-చో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణ్ణిమణీ ♦ హారా! శివా! శంకరా! 44

మ. పరధర్మంబులు నాచరించుటలు సం ♦ పర్కంబునం గల్గునం
చురువిజ్ఞానులుఁ బల్కుచుండెదరు తా ♦ మూహింపఁగా ధర్మముల్
పరివర్జించి యధేచ్ఛగాఁ జనినఁ బా ♦ పంబుప్పతిల్లున్ గదా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 45

మ. హరియంచున్ హరుడంచుఁ గ్రైస్తువనుచ ♦ ల్లాయంచు బల్ రీతులన్
ధరణిన్ బెక్కురు పూజసల్పుదురిఁ కే ♦ దారిన్ గనంజాలకే
నొరులన్ గొల్వక నీపదాంబుజముల ♦ న్నూహించి నేఁ బట్టితిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 46

మ. వరదా! శ్రీదళముల్ గ్రహించినినుఁ నం ♦ భావింపఁగానెంచి సు
స్థిరభక్తిం బ్రతికార్తికంబున ధరా ♦ దేవుల్ నినుంబూజలన్
నెఱపన్ జూచెదరయ్య! నాతరమనే ♦ నీకట్లునల్పంగనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 47

మ. అరయంగానను వత్సరంబు శుభక ♦ ల్యాణోత్సవాదిప్రభల్
జరుగున్ జైత్రమునందునీకు బహుళా ♦ శావేశరాగంబులన్
దరినేయుండియు దర్శనంబునకు నే ♦ దాదవ్వులందుంటినో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 48

మ. సురకార్యఘ్నులు, పాతకుల్ దనుజులీ ♦ సున్ జెందఁగా బ్రహ్మయున్
హరియున్ వేల్పులుఁగాంచియత్నములబా ♦ హాటంబుగానల్పనా
పరశక్తిన్నియమించి దేవతల బో ♦ వన్ జూచి తావేళనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 49

మ. గిరికన్యన్ వరియించికోర్కెలలరన్ ♦ గీర్తింపఁగాలోకముల్
పరిపాలించుచు నాదదంపతులనన్ ♦ వర్థిల్లుటన్ బట్టియే,
శరణంబంచును, సజ్జనాళినిను, ని ♦ శ్శంకాత్మలన్ గొల్చెనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 50

మ. సిరియేవేళల విష్ణువక్షమున వా ♦ సింజేరి తానొప్పఁగా
నరవిందాసను భార్యవానిముఖమం ♦ దానందమున్ సల్పఁగా
దరహాసంబున నిచ్చియేలితివి య ♦ ర్థాంగంబునాదుర్గకున్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 51

మ. వరదా! మెచ్చుటఁగాంచినన్ గిరిజనీ ♦ వామాంకమందొప్పెదుః-
దరుణీరత్నము దుర్గ! యేలః భవదు ♦ ద్యద్దక్షిణస్థానమం
దరయన్ నిల్చె సహేతుకంబు గనునా ♦ కర్థంబుగాఁదెల్పుమో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 52

మ. గిరులందున్ రజతాద్రి; పుణ్యనదులం ♦ గీర్తింపఁగాఁగంగ; సా
గరసంఘంబున క్షీరవారినిధి! యుం ♦ గాంక్షించి కొల్వంగ, స
త్వరమే దర్శనమిచ్చు దైవముల దే ♦ వా! నీవె యెన్నంగనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 53

మ. గిరియందెచ్చటనుంటివో? యచటనీ ♦ గేహంబదెల్లుండునో?
యెఱుఁగన్ రాదుగదా! యటంచునినునే ♦ విప్పట్లఁబ్రార్థించెదన్
దురితంబుల్ హరియించియేలుకొనుమా♦దుర్జ్ఞేయ!మృత్యుంజయా!
హర! దుర్గాగణపేశ్వరా!ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 54

మ. పరదారాదుల మాతృదేవతలగా ♦ భావంబునం దెంచెదన్
బరద్రవ్యంబుల లోష్టనుంచెదను సం ♦ భావించి వర్తిల్లెదన్
బరభూతంబుల నాత్మతుల్యముగ నే ♦ భావించెదన్ ముక్తికై
హర! దుర్గాగణపేశ్వరా!ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 55

మ. పరిశుద్ధంబు మనంబునంగనెద నీ ♦ పాదారవిందమ్ములం
ధరనీప్రాణము నిల్చునంతవఱకున్ ♦ దధ్యంబుగాఁగొల్తు, నే
మరణంబున్ గనలాభమేమి? పిదపన్ ♦ మన్నించినన్నేలుకో
హర! దుర్గాగణపేశ్వరా!ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 56

మ. పరిశుద్ధంబు మనంబు లేనియెడలన్ ♦ బాపంబు కాదా? నిరం
తరమున్ వేదపురాణగోష్ఠిఁగనినన్ ♦ ధర్మంబులన్ జేసినన్
జరితార్థంబెటులౌను? గాననినునే ♦ సన్ముక్తికై గోరితిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 57

మ. గరుటామంతుని ధిక్కరించెగద! నా ♦ గంబౌమునీహారమై
ధరణిన్ మానవులెట్టి వేళనయినన్ ♦ దర్శించినీయాశ్రయం
బరయంగావలెఁ,గానినీచులను దా ♦ మాశింపఁగాఁజెల్లునా?
హర! దుర్గాగణపేశ్వరా!ఫణిమణీ ♦ హారా!శివా!శంకరా! 58

మ. సిరినీప్రజ్ఞ! యపర్ణభాగ్య! యచల ♦ శ్రీమ్మమ్మ! వాసమ్మ, దు
ర్భరవిఘ్నాదులఁ బాపువాడనుతుఁడున్, ♦ పాపాపహారిమ్మ, సు
స్థిరముద్యోగముఁ గల్గుదేవుఁడవు! నీ ♦ సేవార్థుఁడన్నేను, మేల్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 59

మ. హరియున్నీవును సేవ్యులీజగతినా ♦ హా! పుత్రభాగ్యంబునన్
స్థిరకీర్తిన్ విలసిల్లియొప్పితిరిగా! ♦ స్త్రీసంతతింగన్నచో
వరశుల్కంబుల నీయఁగావలసి, యే ♦ పాట్లొందనై యుందురో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 60

మ. ధరదారిద్ర్యభరంబుమున్నహాము సం ♦ తానంబుపై పెచ్చు, హె
చ్చరయున్ స్త్రీతతిముఖ్యమై నెగడునా ♦ హా! పెండ్లి కార్యంబులన్
సరసంబొప్పఁగఁ జేయదుర్భరము నీ ♦ సాహాయ్యమే లేనిచో!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 61

మ. నిరతంబున్ సుఖదుఃఖముల్ గలుగుఁబో ♦ నేపోవదీబుద్ధినీ
చరణాబ్జంబులఁగాంచిపూజసలుపన్ ♦ సాధ్యంబుఁగాకుండె; నే
లర? నాజన్మతరించి సౌఖ్యమునఁగా ♦ లంబీదఁగాఁగల్గునా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ! ♦ హారా! శివా! శంకరా! 62

మ. శరణంబంచును కొల్చుచుంటిననఘా! ♦ సాధింతునీదర్శనం
బారులేమార్గముఁజూపినన్ గనక యు ♦ త్యుత్సాహమున్ జెంది, భా
సురవిజ్ఞానలతావితానములచే ♦ శుశ్రూషనేఁ జేసెదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 63

మ. స్థిరరూపీకృత పంచభూతమయమై ♦ జెల్వొందునీవిశ్వమున్
బరిపాలింతువు భూభరంబడపిదే ♦ వా! నీకునీవేగదా!
యొరులెవ్వారలు ధిక్కరింతురిఁకనీ ♦ యుద్యోగమున్ మార్పఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 64

మ. మరణావస్థను బొందునప్పుడిఁక నే ♦ మాత్రంబునిన్ గొల్వఁగా
దరమా? నాకది, యెప్పుడేమగునొ ? నా ♦ ధ్యానంబ దెట్లుండునో?
నరకంబే ఘటియించునో తుదకు నా ♦ నాకంబె చేకూరునో?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 65

మ. చరరూపాచర రూపమై పొలుచు వి ♦ శ్వంబెల్ల నెప్పంటిక
స్థిరమా, దానను నేఁడొ రేపొ కదనా ♦ స్థిత్యంతవృద్ధిప్రభల్
బరలోకంబున నెట్టిపాట్లొదవునో ? ♦ పాలింపఁ గా రాగదే!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 66

మ. తరమా! యేరికినైన నీమహిమలన్ ♦ దల్పంగనో దేవ! నేఁ
డరయన్ మానవునాయువేకొలఁది ని ♦ త్యంబెద్దియో తత్త్వ భా
వరహస్యంబును గుర్తెఱుంగకయె సం ♦ భాషించినన్ బోవుతువా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 67

మ. ధరనాహార సుషుప్తిమృత్యువులనన్ ♦ దథ్యంబుగా జీవికిన్
వరరూపంబున నిర్ణయించె విధి పెన్ ♦ బొట్లొందు చున్ గాలమున్
నెరపన్ జూతురు మానవాధములుఁ లో ♦ నిన్నొంచఁగాఁ బోక, యో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 69

మ. అరిషడ్వర్గములన్నియున్ నిజము ని ♦ త్యంబెద్దియో! గానకే
దురవస్థాన్వితుఁగానొనర్చి యశమున్ ♦ దూలించు జీవాత్మకున్
బరమాత్మైక్యవిశేషముల్ దెలుపరా ♦ వాః జ్ఞానమార్గంబునన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 69

మ. కొఱగానట్టిపనుల్ ద్విజన్ములిల సం ♦ కోచింప కేచేతురే!
క్షురకర్మంబున దూరయానమనినన్ ♦ క్షుద్రుండుఁ దాసైతమున్
బరిశీలించును, మంచిచెడ్డలను నే ♦ ర్వన్ లేదు మూఢుండహో!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 70

మ. పరువన్నన్ విడనాడఁబోఁదొడఁగె సం ♦ భాషింప దుర్వాదముల్
పరిపాటింగనె శాస్త్రదూష్యమగు నీ ♦ పాల్గొంచనిందార్హమా;
వరదా! యెవ్విధిఁబ్రోతువో? యిఁకను నీ ♦ భారంబ విశ్వంభరా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 71

మ. అరయన్మండలనాయకుండవుగదా! ♦ యన్యాయ్యమున్ జేతువా?
మరియాదన్ గనిచూడకన్న నినున ♦ మ్మంజాల నెప్పట్లునన్
భరమైతోఁచిన నేరిఁగొల్చుటకు నే ♦ వారెట్లులాసింతురో!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 72

మ. కురులేయందము కాంతలందఱకు షో ♦ కుల్ దీర్పఁ బుష్పాళితోఁ
గరులేయందము రాజమండలికి భో ♦ గంబందువర్తిల్లఁగా
గిరులేయందము భక్తకోటికిలలోఁ ♦ గ్రీడించి సేవించఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 73

మ. సిరిసంపత్తులుఁగల్గనెల్లరు నినున్ ♦ సేవించనేమిచ్చెదో?
యెఱుఁగన్ జాల, కపాలమున్ గొనుచునీ ♦ యిష్టానుసారంబునన్
దిరిపెంబున్ గనుచుందువయ్య! శరణా ♦ ర్థిన్ గావజాగేల? రా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 74

మ. గురుశుశ్రూషయసంగ నేనెఱుఁగజం ♦ కున్ వీడి నిన్ గొల్చితిన్
త్వరితంబే ననుబ్రోవవేడెద మహా ♦ త్సాహంబునన్ వేగనా
కరమందున్న కలంబువ్రాసెనివిగో! ♦ గైకొమ్మపద్యంబులన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 75

మ. అరుణుండున్ శశియున్ యథావిధిగ ని ♦ త్యంబీధరామండలిన్
బరిపాలించెడు లోకపాలురనఁగాఁ ♦ బ్రావీణ్యముం జెందరా
సరిపోలంగల వారువారగుదురే ♦ చాయన్ నినుంబోలఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 76

మ. నరజన్మంబునఁజేసినట్టి దోసఁగుల్ ♦ నాశంబుఁ జేయంగ నె
వ్వరివేడన్ ఫలమేమి! పామరుఁడనా ♦ పాపంబులన్ వేగమే
హరియింపందగు నీశ్వరుండవని ని ♦ న్నత్యంతమున్ గొల్చెదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 77

మ. భరమంచెంచక పాపపుణ్యమన కే ♦ ప్రాక్కర్మమూలంబునన్
జరియించున్ మది జ్ఞానమేదుచును నీ ♦ శా! గుర్తుతో నేనిఁకన్
సరిగాబుద్ధి మరల్పఁజూచుకొని నీ ♦ సాయుజ్యమున్ గాంతునో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 78

మ. పారనేఁగాశికిఁబోవఁజాల ననఘా! ♦ పుణ్యార్థమె గంగలో
నెఱుఁగన్ జాలను మున్గనిశ్చయముగా ♦ నేనాఁటికిన్ గాని, నిన్
బరమార్థంబున నెంచివేఁడెదను నా ♦ పాపంబులన్ బాపుమా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 79

మ. కరుణన్ జూడుము, యోగమున్న యెడగం ♦ గన్ గాంతు లేకున్న వే
గిరమున్ జెందక నాఫలం బెకనుదున్ ♦ గృష్ణానదీ స్నానమే
శరణంబంచును జేసినీచరణముల్ ♦ సాధింపఁగా నెంచెదన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 80

మ. హరియాపాండవ పక్షమూనియునిలో ♦ నత్యార్భటిన్ సఖ్యఁగాఁ
గురురాట్సైన్యము లెల్లఁబోరితుదకున్ ♦ గూలెన్ రణంబందునీ
శరమా పాశుపతాస్త్రమర్జునుని దో ♦ శ్శక్తిన్ నిరూపించెనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 81

మ. పారపాచ్చెంబుల వీడికొల్చెదను సం ♦ పూర్ణంబుగాఁబ్రోవ స
త్వరమేదర్శనభాగ్యమబ్బుఫలమున్ ♦ బ్రాప్తింపఁగాఁజేయుమా!
'కరణీకం' బొనరింపఁబోకు మనఘా! ♦ కాల్పట్టెతిన్ రాగదే!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 82

మ. హరికిన్నీకును భేదమేమి? కలద ♦ య్యా! యెంచిచూడంగ ని
ద్దఱునుద్యోగములందుఁ బూజ్యులిలలో ♦ దర్శింపఁగా నెల్లెడన్
గఱవున్ బాపెడు మూర్తిమంతులిఁకనా ♦ కష్టంబులీడేఱుఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 83

మ. పరమోత్సాహముపాపభంజనము స ♦ ర్వాతీతసాయుజ్యమున్
దురహంకార వినాశనంబుయశముం ♦ దోరంపుసద్భక్తియున్
వఱలున్ నిశ్చల మానసంబునను నీ ♦ పాదంబులన్ గొల్వఁగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 84

మ. మురళీగానవిలోలుఁడౌ హరియు స ♦ మ్మోదంబునన్ బ్రోవఁగా
దురితంబుల్ హరియించి కావఁగను మా ♦ ధుర్యంబుఁ జేకూర్పఁగా
నురుశక్తిన్ విలసిల్లి నొప్పెదరుగా ♦ 'ఓం'కారశబ్దంబునన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 85

మ. కరుణానందమయుండ! నిస్తులగుణా ♦ కారుండ! గౌరీమనో
హర పూజ్యుండ! విశేష భక్తజనపా ♦ లానందభాసుండ! సుం
దరవిజ్ఞానకరుండ! నీకడను నే ♦ దాసుండ చండీశ్వరా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా!శంకరా! 86

మ. కరుణాలంకృత శిష్టపోషక! విరా ♦ కారా! పరాధీశ్వరా!
గిరివాసాంచిత భోగిభూషణ! విరా ♦ గీ! ఫాలనేత్రా! పరా
త్పర! శంభూ! నినుగొల్తునేను వరదా! ♦ బ్రహ్మాదిసంసేవితా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 87

మ. పెరయూఁగల్ నవపుష్పరాజములపైఁ ♦ బేర్వాసతో వ్రాలుచున్
స్థిరచిత్తంబులతోడఁ దన్మధువు ని ♦ శ్శేషంబుగాగ్రోలున
ట్లురుభక్తిన్ భవదీయపాదములపై ♦ యోజించినేవ్రాలితిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 88

మ. ధరలో దైవము లెందఱో గలరు వి ♦ స్తారంబుగా గొల్వఁగన్
బరమార్థంబున కొక్కరున్ నిజముగాఁ ♦ బాలింపఁగాఁ బోవరే
కరణిన్ గొల్చిన లాభమేమి? యని నీ ♦ కాల్వట్టితిన్ భక్తిమై
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 89

మ. నిరతానందమయుండవై జగతి నె ♦ న్నేరీతులం వర్తిలన్
దరమా? కొల్వఁగ నీదు భక్తుఁడను నీ ♦ దాక్షిణ్యపాత్రుండ స
త్వరమే మామకవాంఛలన్ నెఱపి సం ♦ బాళింపఁగా రాఁగదే!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 90

మ. మఱపేలా జనియించునో? నిదురలో ♦ మర్మంబ దెట్లుండునో?
మఱలన్ దెల్వెట్టులబ్బునో? గనఁగ సా ♦ మాన్యంబుగాఁ దోఁచదీ
కరణిన్ యోజనసేయ నిన్నెఱిఁగినేఁ ♦ గైవల్యమున్ గాంతునా?
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ! ♦ హారా! శివా! శంకరా! 91

మ. వఱుఁన్ జ్యోతి వెలుంగుచుండు నెడలన్ ♦ బ్రాణంబులాధారమై
పరఁగున్ దేహము కాంతిహీనమయినన్ ♦ భస్మంబు కాదా! కళే
బరమెన్నన్ క్షణభంగురంబుగనుకన్ ♦ బ్రార్థింతు మున్ముందుగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 92

మ భరమా నన్నిటఁ బ్రోవ, నీకుఁ దగనా? ♦ ప్రార్థింపఁగా నేను, చె
చ్చెర నీపాదములంటి మ్రొక్కినను సం ♦ సిద్ధించునా జన్మమె
వ్వరు నేమన్నను నమ్మఁ జాలజగతిన్ ♦ బాపంబునన్ జిక్కితిన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా!93

మ. అరయన్ రాజులు భక్తిపూర్వకముగా ♦ సర్పింతురెందేని స
త్వరమే కానుకలెన్నియేని, నిను సం ♦ దర్శింపఁగాఁ బోవ భూ
సురుఁడేమిచ్చును? నీకు భక్తిని వినా ♦ శుద్ధాంతరంగంబుతో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 94

మ. స్థిరచిత్తంబున భక్తియుక్తముగఁ గా ♦ శీయాత్రనేగద్వఁగాఁ
దరమౌనా? నినుఁగొల్చుటేయరిది సం ♦ దర్భానుసారంబుగా
మొఱయాలింపుమనందివాహనుఁడ! యే ♦ మ్నాయంచనంబోకుమా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 95

మ. ధరలోఁ బల్కుదు రెండజ్లోవివిధ సం ♦ దర్భంబులన్ ముందుతా
మరయఁజాలక మంచిచెడ్డలను నీ ♦ వవ్వారినేమందువో?
మెఱుఁగఁజాలను, శిష్టధర్మములు నా ♦ కేలాలభించున్ వినన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 96

మ. హర! కర్కాటక లగ్నరాహుకుజర ♦ వ్యామోద జాతుండనై
వటులఁ జంద్రుఁడు కేతువేడిఁటను, కుం ♦ భంబందుమందుండునా
గురువన్నన్వ్యయమందుశుక్రబుధులున్ ♦ గూడెన్ ద్వితీయంబునన్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 97

మ. ఎఱుఁగఁ దెల్పితి నాదుజాతకమదే ♦ యేమందునో దేవ! నా
కెఱుఁగఁ దెల్పుమనిన్నుఁ గొల్చుటకు నే ♦ నేమార్గమున్ గాంతునో?
పరమార్థంబునుఁ గోరినాఁడ వరదా! ♦ పాలించి నన్నేలుకో,
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 98

మ. వరదా! పుట్టితిఁ బండితాన్వయమునన్ ♦ వర్థిల్లితిన్ నేనిటుల్
బరభాషాపరి సేవకుండనగుచున్ ♦ బాహ్యకర్మాలంబునన్
శరణంబంటిని నన్నుఁగావుమిఁక నీ ♦ శా! భక్తకల్పద్రుమా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 99

మ. దురవస్థల్ ఘటియింపకుండఁగను ప్ర ♦ త్యూషంబునిన్ గొల్వఁగా
స్థిరచిత్తంబును జ్ఞానమార్గమును సు ♦ శ్రేయంబులున్ గల్గఁగా
వరముల్ కోరితిఁ జిత్తశుద్ధిగను నీ ♦ పాదంబులేసాక్షిగా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 100

మ. చిరకాలంబున నున్న కోర్కె మదిలో ♦ సేవించుటే తప్ప నిం
కెఱుఁగన్ నీపయిఁ గల్గు భక్తియిటు నా ♦ యిష్టానుసారంబునన్
విరచింపంగ నొనర్చె నీశతకముం ♦ వేవేగ నాచేతనో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 101

మ. వెరపున్ జెందితి ముందుగా నెటుల నీ ♦ వృత్తంబులో వ్రాయఁగన్
దరమా నా? యని నీకృపాతిశయమే ♦ తథ్యంబుగా నివ్విధిన్
వెఱుఁగున్ గొల్పఁగఁ బూర్తిఁ జేసినది ని ♦ ర్వృత్తిన్ గనం జాలుదున్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 102

మ. ధరలోఁ బుట్టిన దెందుకో? మనుజ క ♦ ర్తవ్యంబు లెట్లుండునో
పరిశీలించి, నిజంబుఁ గాంచి యశమున్ ♦ బ్రాపించుటల్ వీడి, యీ
కరణిన్ గాలము వ్యర్థపుచ్చితిని, శ్రీ ♦ కంఠా! ననుం బ్రోవుమా
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 103

మ. కరముల్ గల్గిన లాభమేమి! నిను స ♦ త్కారుణ్య సంపత్తిచేఁ
బరమార్థంబునుఁ గాంచి పూజఁగనఁగా ♦ భావ్యంబుగాకున్న సం
కరతన్ జెందుట తథ్యమయ్యా! యెటు నీ ♦ కైవల్యమున్ గాంచుటల్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 104

మ. హరిదాసాది కవీంద్రగాయకులు ని ♦ త్యంబున్ విశేషంబుగా
స్మరణన్ జేయుచునుందురయ్య! నినుస ♦ న్మానంబులన్ బొందుచున్
బరమాహ్లాదముఁ జెందితిన్ గనుమ! యీ ♦ భక్తుండు నీభక్తుఁడే!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 105

మ. స్థిరభావాబ్దసుమాఖమాస శివరాత్రిన్ ♦ భానువాసరంబునన్
బరమానందముతో నొసంగితిని నీ ♦ పాదంబులన్ నమ్మి వే
గిరమే నాశతకంబుఁ గైకొనుము, శం ♦ కింపంగనీకేల? యో
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హరా! శివా! శంకరా! 106

మ. ధరణిన్ జ్యోస్యుల వంశపావనుఁడు సీ ♦ తారామ శ్రీరామల
క్ష్ముశ్వరుపుత్రుంఁడుత్వదీయదాసుఁడు కవి ♦ తోద్వాభ్యాసుఁడిప్వీనినే
మరకుండన్ గృపఁజూఁడుమా!సుగుణ నా♦మా!సూర్యనారాయణున్
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 107

— ♦ ఫలశ్రుతి ♦ —

మ. పరమేశా! యెవఁడైనభక్తపరుఁడై ♦ భావంబునం గొల్చినీ
చరితంబౌ శతకంబునుంజదువఁగా ♦ సౌభాగ్యసంపన్నుఁడై
స్థిరకీర్తిగని మోక్షమొందుఁదుదకుఁ ♦ శ్రీకంఠ! సర్వేశ్వరా!
హర! దుర్గాగణపేశ్వరా! ఫణిమణీ ♦ హారా! శివా! శంకరా! 108

గద్య,

శ్రీ సీతారామచంద్ర వరప్రసాద లబ్ధ కవితాసక్త శ్రీ మదాపస్తంబ
సూత్ర, కాశ్యపసగోత్ర, సాహితీవైభవ జ్యోస్యుల సీతారామ
శాస్త్రి తనూభవ సుకవిజన విధేయ సూర్యనారాయణ
శాస్త్రి నామధేయప్రణీతంబైన 'శ్రీదుర్గాగణపేశ్వరశతకం'
సంపూర్ణము.

కనకదుర్గావిలాసము.

కల్పిత ప్రబంధ రాజము, త్వరలో వెలువడును.

అడ్రసు:—

జోస్యుల సూర్యనారాయణశాస్త్రి.

కోఆపరేటివ్ సూపర్వైజర్,

నూజవీడు, కృష్ణాజిల్లా.